మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition




# విశాఖ నుంచి విజయవాడ వరకు దమ్ మారో దమ్

## రాష్ట్రాన్ని నల్లమబ్బులా కమ్మేస్తున్న మత్తు

- విచ్చలవిడిగా కొకైన్, గంజాయి, డ్రగ్స్ సరఫరా
- పేట్రేగిపోతున్న బంగారం స్మగ్లింగ్ ముఠాలు
- ఉత్తరాంధ్రలో వరుసగా గంజాయి పట్టుబడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?
- గత నెలలో అనకాపల్లిలో 3 కోట్ల విలువైన గంజాయి పట్టివేత
- తూర్పుగోదావరి జిల్లాలో పోలీసులపై గంజాయి ముఠా దాడి
- విశాఖలో జబర్దస్త్ రేవ్.. మద్యం మత్తులో టీడీపీ నేతల కుమ్ములాట
- కుప్పంలోనూ గంజాయి గుప్పు
- ప్రకాశం జిల్లాలో పోలీసుల కారులోనే గంజాయి, మద్యం
- గంజాయి నిర్మూలిస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు ప్రగల్భాలు
- రెండున్నరేళ్లు గడిచినా నియంత్రణ ఏదీ?
- అక్రమ రవాణాకు గేట్ వేగా మారిపోతున్న ఆంధ్రప్రదేశ్

- మిగతా 2-4 పేజీల్లో..

“ రాష్ట్రంలో మాదకద్రవ్యాల మహమ్మారి కోరలు చాచుతోంది. విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు డ్రగ్స్ సంస్కృతి నల్లమబ్బులా రాష్ట్రంపై కమ్ముకుంటోంది. కొకైన్, గంజాయి, ఇతర సింథటిక్ డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. మరోవైపు బంగారం స్మగ్లింగ్ ముఠాలు పెట్రేగిపోతున్నాయి. ఎన్నికల సమయంలో గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని చంద్రబాబు చేసిన ప్రగల్భాలు ఆచరణలో నీరుగారిపోతున్నాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా, అక్రమ రవాణాను నియంత్రించడంలో ఘోరంగా విఫలమైంది.

1 **12-10-2026 - బంగారం పట్టివేత**

కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారులోని రహస్య అరలో దాచిన రూ.8.98 కోట్ల విలువైన 5.8 కిలోల విదేశీ బంగారాన్ని విశాఖలో డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు.




2 **10-10-2026 38 కిలోల గంజాయి పట్టివేత**

దుంబ్రిగుడ మండలంలో ఒడిశా నుంచి తూటంగి మీదుగా మైదాన ప్రాంతానికి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 38 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు.




3 **08-10-2026 విశాఖలో డ్రగ్స్ విక్రయం**

విశాఖలోని ఈస్ట్ పాయింట్ కాలనీ సమీపంలో కారులో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన వారిని గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు చెందిన పీపీ శివప్రసాద్, ఎ.మధు, విద్యాసాగర్ గా గుర్తించారు. వారి నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ, ఒక లీటర్ హాష్ ఆయిల్, కొంత గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నారు.




4 **04-09-2026 రూ.3 కోట్ల విలువైన గంజాయి పట్టివేత**

రూ.3 కోట్ల విలువైన 600 కిలోల గంజాయిని అనకాపల్లి రూరల్ పోలీసులు పట్టుకుని ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. వ్యాన్(ఏపీ 39 వీపీ 6786)లో ఉన్న 600 కిలోల గంజాయి, ఫైలట్ వాహనంగా వాడిన హోండా సివిక్ (ఏపీ 16 బీసీ 0018) కారును స్వాధీనం చేసుకున్నారు.




5 **27-08-2026 రిసార్ట్‌లో కత్తిపోట్లు**

ఆనందపురం పరిధిలోని హ్యాపీ నేచర్ రిసార్ట్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకలో మహిళల విషయమై రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి, టీడీపీ నాయకుడు వెంకట్‌దినేశ్‌ను మరో నాయకుడు చరణ్‌తేజ్ కత్తితో పొడిచాడు

